స్కెచ్

# సుబ్బన్న తాత

'అమరేంద్ర'

పువ్వు లమ్మిన వూళ్ళోనే పుడకలు అమ్మ వలసి వచ్చిందనే సామెత చెప్పుకుని బతికి చెడిన వాళ్ళను చూసి జాలిపడుతూ వుంటాం. కాని మా సుబ్బన్న తాత విష యంలో ఈ సామెత నిరర్థకమైపోయిందనే చెప్పాలి. ఒకప్పుడు లక్షాధికారిగా వెలిగిన వూళ్ళోనే ఇప్పుడాయన భిక్షాధికారి అయాడు. అయినా మనిషిలో విసం కూడా నిస్పృహా, నిరాశా, విచారం కనిపించవు. హుందాతనమూ, ధీమా ఆయన్ను ఎంత హీన స్థితిలో కూడా విడిచిపెట్టలేదు. రాజ్యాలు పోయినా రాజసానికి లోటు లేదు.

అసలు ఆయన్ను గురించి ఇతరులు పడే బాధలో ఆయన వందో వంతయినా పడతాడా అనిపిస్తుంది. చీకూ, చింతా లేని ఆయన ముఖంలో ఎప్పుడూ చిరునవ్వు చిందుతునే వుంటయ్. అంత నిశ్చింతగా కాలం వెళ్ళదీసే వ్యక్తి మనకు ఎక్కడో కాని తారసిల్లడు. తామరాకుమీద జారిపోయే నీటిబొట్టు లాంటి వాడు సుబ్బన్న తాత. అప్పటి వైభవాన్నీ, ఇప్పటి దీనత్వాన్నీ సమానంగానే స్వీకరిస్తూ ఆశ్చర్యంగా జీవిస్తాడు. ఒక నాటకంలో రాజు వేషం వేసిన నటుడే ఇంకో నాటకంలో నౌకరు వేషం వెయ్యటానికి రెండూ నటనే అయినప్పటికీ ఎంతో బాధ పడతా డనుకుంటాను. కాని ఒకప్పుడు మల్లె పువ్వులాంటి మల్లు పంచతో, మొగలి పువ్వు లాంటి సిల్కు ఉత్తరీయాలతో మెరిసి పోయిన తాత ఇవాళ చినిగి మాసికలు వేసిన ముతక కొల్లాయి గుడ్డలు కట్టుకుని దరిద్ర నారాయణుడి అవతారంగా కనిపిస్తే మనసు చివుక్కు మనక మానుతుందా? తాతమటుకు ఈ విషయాన్ని గురించి చీమ కుట్టినంతైనా బాధపడ్డట్టు కనబడదు. ఒకవేళ లోపల బాధ వున్నా అది చిరునవ్వు చీల్చుకుని ఎన్నడూ బైటికి రాలేదు.

ఎవరైనా సానుభూతి వెల్లడిస్తే సుబ్బన్న తాతకి కోపం కూడా వస్తుంది. "నాకేం హాయిగా వున్నాను. హరిశ్చంద్ర మహారాజు, నల చక్రవర్తిలాంటి జాతకం నాది" అని నవ్వులో తేలగొట్టేస్తాడు. కష్టాలలో కూడా తనని చక్రవర్తులతో తప్ప సామాన్యులతో పోల్చుకోడు.

తెల్లారగానే ఏ యింటికి వెళ్ళాలని తోస్తే అక్కడికి నిస్సంకోచంగా వెళ్ళిపోయి "అమ్మాయ్! కాస్త కాఫీ ఇవ్వమ్మా. పంచదార తక్కువ వెయ్యి. బాగా స్ట్రాంగుగా వుండాలి" అని అడుగుతాడు. అడగటంలో అణుమాత్రమైనా బిడియం వుండదు. యాచిస్తున్నట్లు అనిపించదు. ఆ యింట్లో తనకు కాఫీ తాగే హక్కున్నట్లుగా ధీమాగా అడుగుతాడు. చాటున ఏమనుకున్నా తాత ఎదుటికి వచ్చి అడిగితే ఎవ్వరూ లేదనలేరు. కాఫీ తాగుతూ ఎంతో ఆప్యాయంగా కుశల ప్రశ్నలు వేసి అందరినీ తనవాళ్ళని చేసుకునే అద్భుతమైన ఆత్మీయతని ప్రదర్శించి వెళ్తాడు.

ఆ తరువాత జోలె పుచ్చుకుని రోజు కొక దిక్కుకి వెళ్ళి ఉపాదానం అడుక్కువచ్చి ఇంట్లో పడేస్తాడు.

ఇల్లాలు సాధింపులూ, పిల్లల ఏడుపులూ ఈ చెవితో విని ఆ చెవితో వొదిలేస్తాడు. తను మనసుపడి కట్టుకున్న మేడ అప్పుకింద హరించిపోతే పూర్వపు గొడ్లపాకలో తడికలు అడ్డం కట్టుకుని కాలక్షేపం చేస్తున్నాడు తాత. భోజనం కావటమే తడవుగా కరణం గారి అరుగుమీద చీట్లాటకు బయలుదేరతాడు. పేకాట అంటే ఆయనకి పంచప్రాణాలు. ఆటలో మునిగితే అన్నం నీళ్ళు అక్కర్లేదు.

సిరి సంపదలతో తులతూగే రోజుల్లో అడిగిన వాళ్ళని ఎన్నడూ ఉత్త చేతుల్తో పంపేవాడు కాదని చెప్పుకుంటారు. ఆ రోజుల్లో ఆయన దొడ్డినిండా రథాలలాంటి ఎడ్ల జతలూ, పాడిగొడ్లూ కళకళ్ళాడుతూ వుండేవట. పశువులంటే తాతకి అంతులేని ప్రేమ ఇప్పటికీ. అందరినీ పొడవవచ్చే ముసలి ఆంబోతు సుబ్బన్న తాత దగ్గరకొచ్చి గంగడోలు గోకించుకుని మూపురం నిమిరించుకుని వెళ్తూ వుంటుంది. ఆయన ఎడ్లకి చలి కాలంలో దుప్పట్లు కప్పించేవాడనీ, మిగతాయిలు యింట్లో వండితే వాటికి పెట్టకుండా తినేవాడు కాదనీ అంతా అంటూవుంటారు. ఎందరో బీద పిల్లలకి జీతాలిచ్చి, గుడ్డలిచ్చి తాత చదువు చెప్పించాడట. కాని తన పెద్ద కొడుకు చదువుకి ఎదిగేసరికి తాత అదృష్ట చక్రం తిరగబడింది. ఊళ్ళో అంతా చందాలు వేసి జీతం, పుస్తకాలూ, గుడ్డలూ ఇస్తుంటే, బస్తీలో వారాలు చేసుకుని చదువుకుంటున్నాడు. డబ్బులేని వాళ్ళ ఆడపిల్లల పెళ్ళిళ్ళు సుబ్బన్న తాత అతి వైభవంగా తన ఇంట్లోనే జరిపించేవాడుట. కాని పెళ్ళీడు వచ్చిన ఆయన కూతుళ్ళే ఇవాళ ఎక్కడా సంబంధం దొరక్క తల్లిదండ్రులకి గుదిబండలుగా, తిప్పి గుండెలమీద కుంపట్లుగా ఇంట్లోనే వుండి పోయారు.

"అయిన వాళ్ళలో ముష్టి ఎత్తుకుని బ్రతకటం చచ్చిన చావుగా వుంది. ఎక్కడికైనా వెళ్ళిపోదాం పదండి" అని భార్య ఎంతో గోల పెట్టింది. సుబ్బన్న తాత ససేమిరా ఒప్పుకోలేదు. పుట్టిన వూరిమీద ఆయనకి అపరిమితమైన మమకారం. "ఈ గడ్డమీదే నేను హరీ అనాలి" అని తాత ఆ వూరినే అంటిపెట్టుకుని వున్నాడు.

(మిగతా 64 వ పేజీలో)

1955 లో మీ అదృష్టము



ఏ పుష్పం పేరైనా తెలుపుతూ, మీ పేరు అడ్రెసు వ్రాసి మాకు ఒక పోస్టు కార్డు పంపితే మీకు రు. 1/4/ లకు పోస్టేజి చేరు. రాబోవు 12 నెలల ఫలితములు అనగా, వ్యాపారంలో లాభనష్టములు, సర్వీసు ప్రమోషన్, ట్రాన్స్ఫరు, జననం, వివాహం, సుఖము, జబ్బులు మున్నగు వివరాలు పంపుదుము. మీ రక్షణకు సూచనలు కూడ ఇవ్వబడును.

SHREE SWAMI SATNARAIN
JYOTIH ASHRAM (A.P.W.)
HOSHIARPUR (Ph.)

## మగవాడు

భర్తను చేతితో లేపుతూ
యిలా అంటోంది యిల్లాలు:

"ఏమండీ! మీకేమీ విని
పించ లేదూ?

"అప్పుడే. తప్పకుండా
దొంగలై వుంటారు" అంటూ
అతను మంచం దిగి వెళ్ళ
బోతూంటే భార్య యిలా
అంది:

"ఏమండీ! జాగ్రత్తండీ!
ఏమీ అఘాయిత్యం చేయ
కండి. ఇంతకీ మీరేం చేద్దా
మనుకుంటున్నారు?"

"వసారా గది తలుపులు
తాళం వేస్తాను" అన్నాడు
భర్త.

ప్రోగ్రాములో కంటే యిందులో ఒకటి ఎక్కువగా వున్నట్లు తోస్తున్నదే. బహుశా యిది యీ మధ్యనే చేర్చబడి వుంటుంది" అని నవ్వుతూ అన్నారు.

ప్రక్కనే వున్న రామావతారంగారు వెంటనే అందుకుని "చిత్తం, చిత్తం. తమరు ఊహించినది వాస్తవం. ఒక్క అయిటం మాత్రం యిందులో అదనంగా చేర్చబడింది. దాన్ని గవర్నరు ప్రభువులు ఆమోదిస్తారనే దైర్యంతోనే చేర్చాము. ఇక్కడ స్వాగతాన్ని చేసేవారందరూ, ఉదారుడూ, ఉత్తముడూ అయిన సేఠ్ — రామమూర్తి సెట్టి అనే వర్తకుడు ఉన్నాడు. అతనికి తెనుగుదేశపు హామంతే భక్తిగౌరవాలు! ప్రభువులు ఈ వూరికి విజయం చేస్తున్నారని తెలిసి, తమ పేరిట సార్వజనికుల ఉపయోగార్థం ఒక గ్రంథాలయాన్ని పబ్లిక్ పార్కులో ఈ మధ్యనే నిర్మించాడు. దానికి ప్రారంభోత్సవం తమరు చెయ్యాలని అతను మిక్కిలి ఆశపడుతున్నాడు. తమరు మా సాహసానికి క్షమించి, ఆ గ్రంథాలయాన్ని ప్రారంభించగలిగితే, మేమంతా ధన్యుల మౌతాము. తర్వాత ప్రభువుల చిత్తం; అతని భాగ్యం!" అని మనవిచేశారు.

"ఓహో! అలాగా! అయితే దానికి మా అభ్యంతరం యెంతమాత్రమూ లేదు" అని గవర్నరుగారు తమ అభిప్రాయాన్ని తెల్పారు.

విందూ, దానికి అనుబంధాలైన సభలూ, ఉపన్యాసమూ అయాక గవర్నరుగారి కారు పార్కులోకి మళ్ళినది; మహారాజులుంగారూ, రామావతారంగారూ కూడా ఆయన వెంట ఉన్నారు—

పార్కులో చెరువు పడమటివైపున కొత్తగా నిర్మింపబడిన 'వెన్‌లక్ గ్రంథాలయం' చాలా చక్కగా అలంకరింపబడినది. ఆ భవనపు ఆవరణ ద్వారం దగ్గర స్వాగత తోరణాలు ఆంగ్లభాషలోనూ, ఆంధ్రంలోనూ రెపరెపలాడుతూ ప్రకాశిస్తున్నాయి.

అక్కడనే రామమూర్తి సెట్టిగారు ఆ వూరి పెద్దలతోనూ, మిత్రులతోనూ గవర్నరుగారి రాకను ఎదురుచూస్తూ నిలిచి వున్నారు. ఇంతలో గవర్నరుగారూ, ప్రభువులూ, రామావతారంగారూ కారులు దిగి, స్వాగత తోరణాన్ని సమీపించారు.

రామమూర్తి సెట్టిగారు ముకుళిత హస్తాలతో ఎదురుగా రాగా రామావతారంగారు ఆయన్ని గవర్నరుగారికి పరిచయం చేశారు. గవర్నరుగారు మందహాసంతో రామమూర్తి సెట్టిగారికి షేక్‌హాండు చేశారు. ఆ గౌరవానికి సెట్టిగారు పొంగిపోయారు.

తర్వాత ఆయన గవర్నరుగారి ప్రక్కగానే నడుస్తూ భవనద్వారం దగ్గరకి ఆయనను తీసుకువచ్చారు.

గవర్నరుగారు భవనద్వారానికి అడ్డంగా కట్టివున్న రిబ్బనును కత్తిరించి లోపల అడుగు పెట్టిన వెంటనే సెట్టిగారు ఆయన మెడలో పూలమాల వేసి, లోపలకు తోడ్కొని వెళ్ళారు.

తర్వాత అందరూ కూర్చున్న తర్వాత స్వాగతపత్రం చదివారు. అందులో గవర్నరు ప్రభువు చేసిన, చేస్తూవున్న కార్యాలన్నీ పేర్కొనబడినవి. గవర్నరుగారూ చాలా సంతోషించి, రామమూర్తి సెట్టిగారి గుణగణాలను పొగడుతూ, పౌరుల శ్రేయస్సు కోరి, ఆయన స్థాపించిన యీ గ్రంథాలయం దినదినాభివృద్ధి పొందాలని దీవించారు.

రామమూర్తి సెట్టిగారి ఆనందానికి హద్దు లేకపోయింది.

కేవలం గవర్నరుగారి కరస్పర్శకోసమూ, సాధారణ పరిచయం కోసమూ తహతహలాడిన సెట్టిగారికి— అంతకంటే ఎన్నో రెట్లు అధిక గౌరవమే కలిగినది. గవర్నరుగారు సెట్టిగారిని కొనియాడినట్లు మరెవ్వరిని కొనియాడే వుండలేదు.

ఇది సుమారు ఇరవైయేళ్ళ క్రిందట జరిగిన సంఘటన! ఆ వెన్‌లక్ లైబ్రరీ యిప్పటికీ శత్రువంచన లేకుండా మునిసిపాలిటీ వారి ఆధ్వర్యంక్రింద సేవచేస్తూనే వున్నది. ★

## సుబ్బన్న తాత

★

(21 వ పేజీ తరువాయి)

తెలుపుకట్టమీద సుబ్బన్న తాత కూచుంటే ఊళ్ళో పిల్లలంతా మిడతల గుంపు చుట్టూ ముసురుకున్నట్లు అక్కడే గుమిగూడే వాళ్ళు. వాళ్ళకి ఎన్నో పద్యాలూ, కథలూ, పాటలూ చెప్పేవాడు. ఇన్ని కథలు చెప్పించుకున్న పిదప తాత చివరకి ఒక బహుమతి యిచ్చేవాడు. ప్రతి పిల్లడినీ, పిల్లనీ ఒళ్ళోకి తీసుకుని బుగ్గమీద తన గడ్డంతో రాసి ముద్దు పెట్టుకునేవాడు. ఆయన నెరిసిన గడ్డం అలా సూదుల్లాగా గుచ్చుకుంటుంటే "ఛా తాతయ్యా" అని ఆయన మొహాన్ని బుల్లి చేతుల్లో వెనక్కి నెట్టేసి పిల్లలు పారిపోయేవాళ్ళు. పసిపిల్లలలో ఆయన ఒకడై కలిసిపోయేవాడు.

ఒక రోజున జోరున వాన రాత్రినుంచీ ఎడతెరిపి లేకుండా కురుస్తోంది. సుబ్బన్న తాత వొంట్లో బద్ధకంగా వున్నా లేచి కోటు తగిలించుకుని బయలుదేరాడు. ఏ నాడూ తాత బడికి వస్తే ఆ రోజు ఇంట్లో అందరికీ పండగ వాసనే. అందుకే తాత చేతికర్ర ఊతగా, కండువా నెత్తిమీద వేసుకుని బయలుదేరాడు. బ్రహ్మాండం బద్దలయ్యేటట్లు ఉరుములూ, కళ్ళు మిరుమిట్లు గొలిపే మెరుపులూ, చెట్లు కొమ్మల్ని ఫెళఫెళా విరిచేస్తున్న పెనుగాలీ. బురద వల్ల ఇక్కడ కాలు వేసే చోటు అంత దూరం జారిపోయింది. వానలో తడుస్తున్న కాళ్ళతో ఎదురు బడుతూ తాత తడబడుతూ నడిచాడు. గాలికి తట్టుకోలేక తూలిపోయాడు. కాలు జారి నేలమీద పడిపోయాడు.

తాత ఇక లేవలేదు. వర్షాకాలం సుబ్బన్న తాత జీవితానికి మంగళగీతం పాడింది. ఆ నాడు పిల్లలో దగ్గర బంధువులెవరూ యిన్ని దగ్గరకి పిలిచి సుబ్బన్న తాత "నన్ను పిల్లల చేతులతో దహనం చేయ్యండి" అని చివరకోరిక కోరాడు! పిలిచి నవ్వూ, పిల్లల పెళ్ళి, వాళ్ళ ముందుగతి ఇదేమీ తాత ఆలోచించలేదు కాబోలు. మరణ శయ్యమీద కూడా ముఖంలో నవ్వూ, పెదవులపైన చిరునవ్వూ చెక్కుచెదరలేదు! అంత నిర్వికారంగా జీవించటం, అంత నిశ్చింతగా నిష్క్రమించటం ఈ లోకంలో ఎందరికి చేతనవుతుంది? ★

Edited, Printed and Published by NARLA VENKATESWAR RAO at the "Indian Express" Press, Old Madras Club Compound "Clubhouse," Mount Road, Madras